వ్యాస కౌముది

# సాహిత్య నమూనాలు

వెల్చేరు చంద్రశేఖర్

బుచ్చిబాబు గురించి ఏం చెప్పినా తక్కువేమో ఈయనకి పాశ్చాత్య సాహిత్యంతో వున్న అనుబంధం అవగాహన ఎక్కువ. చాలా మంది రచయితలు పాశ్చాత్య సాహిత్యంలో నాటకీయత, వ్యక్తి ప్రకర్ష మాత్రమె తీసుకు, అంతో ఇంతో చౌర్యానికి పాల్పడి తమ తమ రచనల్లో చొప్పించి ఖ్యాతిని కుడా పొందారు. కాని బుచ్చిబాబు పాశ్చాత్య సాహిత్యం మాత్రమె కాకుండా, ఆ సాహిత్యం చుట్టూ వున్న ప్రక్రుతి సౌందర్యోపాసన,శిల్పం, బాహ్య అంతర్ జగత్తుల తత్వజిజ్ఞాస దాని సౌందర్యం, ఆయన అనుభవించి, ఆ అనుభవం, మేధస్సుగా ద్వందాలకి అతీతంగా అంటే మంచి చెడులకి అతీతంగా మానవత్వ దృక్కోణాన్ని విడిచిపెట్టకుండా లేనిపోని జడ్జిమెంట్ లు (తీర్పులు) చెయ్యకుండా కళాత్మకంగా, శిల్పంగా మలచి కొత్తకొత్త వ్యక్తిత్వాలని కనుక్కుని వాటికి సిద్ధాంత నిరూపణం మాత్రమె ప్రధానం కాకుండా జీవితాన్ని లోతుగా ఘాడంగా పరామర్శించి రచనలు చేసారు. అందులో చివరకు మిగిలేది నవల వొక పరాకాష్ట, కాకపోతే ఆ నమునాని గ్రూప్ II మొదలగు పరీక్షలకి ఎందుకు పెడతారు.




చి

*చిన్న వివరణ*

*సాహిత్యంలో త్రిపురనేని గోపిచంద్, బుచ్చిబాబు ...వరవడి కొనసాగి ....సమాజాన్ని తరచి తరచి చూసి సంప్రదాయమూలల్లో చెడుని సుతారంగా మార్చే ప్రయత్నం జరగలేదు, లేదా అలా జరగడానికి ప్రయత్నించిన రచయితలు అంతగా వెలుగు చూడలేదు.అధిక సంఖ్యాకులు ఏది నిర్ణయిస్తే అది సాహిత్యం అయికూర్చుంది. కానీ సాహిత్యం కొన్ని వివేకవంతమైన రచనల్ని కోల్పోలేదు. అందులో అంపశయ్య.... మానవుడు... కీలుబొమ్మలు..అనుక్షణికం,పితృవనం మొదలైన నవలలు ఇంకా ఎన్నో కానీ.....*

(సామాన్య పాటకునికి మాత్రం సూటుబూటు రాజకుమారుల కథలు ప్రేమ సఫ్లై జరిగి........వో విచిత్రమైన సాహితీ పాటకులు తయారయ్యారు. అయితే ఈ నమునాల్ని సాహిత్య నమునాలుగా స్వీకరించదలచుకో లేదు........

ఈ సుడిలో ముప్పాళ రంగనాయకమ్మ నమూనాలు వాస్తవానికి కొంచెం దగ్గరగా వున్నాయి. అందుకే చక్రబ్రమణాల సెక్రటరిల్ని మధ్యతరగతి ఆదర్శ బలిపీటం, లోకం పోకడలల్ని నమునాలుగా స్వీకరించలేదు(ఆంధ్ర ప్రభలో బహుమతి పొందిన నవలలు)

రచయితకి జీవితం పై జిజ్ఞాస సమగ్రంగా నిజాయితితో కూడి రచిస్తే ఆ రచనకి  విలువ వుంటుంది. కాని నాకు చివరకు మిగిలేది నవల నమునాలో చివరగా బుచ్చిబాబు దయానిధి చేత చెప్పించిన మాటలు దాని తాత్వికత నచ్చలేదు

దయానిధి ఆలోచనలో చివరకు మిగిలిన తాత్విక ముగింపు

"ఆ నాడు గోదావరి తీరాన జగన్నాధంతో పడవ ప్రయాణం, వర్షం వెలిసాక కాత్యాయనితో కొండల మధ్య నాట్యం చేసిన సంధ్యాకాంత, అర్ధరాత్రి అమృతం శరీరంలో యర్రటి శక్తి కదలి కాల్చివేసిన మత్తు, సౌందర్య పంజరంలో చిలక, గిరవాటేట్టిన పంజరం, పెళ్లి సరదాలు, స్వామిజితో తర్కం, యింకా యింకా వెనక్కి నాగుమణితో బండిలో చెరువుగట్టున పొలాల్లో, తడిసిన బట్టలతో పరుగులెత్తిన కోమలి, పడవలో తలమీద కొంగు కప్పుగుని, అమృతం ఇందిర వేలికి తగిల్చిన ఉంగరం, యింకాయింకా వెనక్కి తలుపు సందుల పరంపరలు టవున్ హాలు, స్మశానంలో అమ్మ, మొదటికి కాలవ గట్టున ఇప్పటిలా ఏకాంతంగా గడ్డిలోపడుకున్న దృశ్యాలు జ్ఞాపకాలు

చివరకు మిగిలిందేమిటి?"

"చివరికి మిగిలింది దాని సమాధానం కాదు. సమాధానం తెల్సుకునేందుకు తను చేసిన యత్నాలు జ్ఞాపకాలు తనతో తాను సమాధాన పడడం... అది మిగిలింది."

ఇది చివరికి మిగిలింది నవలకి  రచయిత ముగింపు వాక్యం.....,

బుచ్చిబాబు కళాతపస్వి.

రచనని విలువైన శిల్పంతో అలంకరించిన గొప్ప తెలుగు రచయిత, కానీ.అతను చేసిన ప్రయత్నాలన్నీ తనతో తాను సమాధాపడడానికా? ఎంత అబద్ధం?

అందుకే అతని నమూనా ఆలోచింప చేస్తుంది.. ఎందుకంటే దయానిది తనతో తాను సమాధాన పడితే..... నవలా లేదు..... కోమలి లేదు.... అమృతం అసలే లేదు.


భావనాత్మకమైన ప్రేమా, ఆదర్శం.....శృంగారం, అహంకారం, అహంభావం, అన్ని జీవిత సత్యం ముందు బలాదూర్. అని తేల్చేసాడు దయానిది, నవలా నాయకుడు. కానీ అదే అమృతం(నవలలో పాత్ర ) తన  జీవితం వేరు,  భావనాత్మకత వేరు. అన్నది నిరూపించి శరీరం అనుభవంతో ఆత్మ అయిపోయేంత అనుభూతి పొందింది. కడసారి పవిత్రంలో పవ్వళించింది అమృతం.. ఆ అనుభూతి కోసం ఆమె సమాధాన పడలేదు. మరి దయానిది ఎందుకు సమాధాన పడ్డాడు?

బుచ్చిబాబుకి హామ్లెట్ అంటే చాలా ఇష్టం......"హామ్లెట్లో క్రియాత్మక శక్తిని......అతని  బౌద్ధిక క్రియాశీలకశక్తి అణగతొక్కింది""(గోథె)". అనే పరిశీలనని ఇష్టపడ్డాడు.

దయానిది పదహారణాల ఆంధ్రా హామ్లెట్.

నాగరికత., సమాజంలో ప్రగతి, మనలోని జంతు స్వభావిక మైన ఇన్ ష్టింక్ట్ లని చంపేస్తాయి. ఇదే కంఫ్యూషన్ క్రియేట్ చేసి సమాధానపడు..... సమాధానపడు అని మస్తిష్కలో గింగుర్లెత్తిస్తుందెమో?

ఏది ఏమైనా "సమాధానపడు" అన్న సందేశం కొంచెం ఇరుకున పెట్టింది. కాదు నాకు నచ్చలేదు.




కాని బుచ్చిబాబు గోప్పరచయిత

ముఖచిత్రం చైతన్యవంతంగా ముందుకి సాగుతోంది ఎక్కడా సమాధానపడి కూర్చోలేదు. ఎందుకంటె...? బుచ్చిబాబు మాటల్లో నవల ముగింపుకి, ఆయన ఆలోచనా సరళికి తేడావుంది.

గతించిపోయిన యౌవనం, జాడ్యం, బీదతనం, మృత్యువు – ఇవి జీవితంలోని చెడుగు. ఈ చెడుగులో, మానవుడు గుండె బాదుకోవాల్సిన విషాదం ఏమీ లేదు. జీవితంలో నిజమైన విషాదం ద్వేషించడం కూడా కాదు, నిజమైన విషాదం ప్రేమించలేకపోవడం. ద్వేషించడంలో కొంత పట్టుదల, కార్యసాధన కూడా వుండొచ్చు; కాని ప్రేమించలేక పోవడంలో అట్లా సమాధాన పడేటందు కేమీలేదు.* "నా కొరకు చెమ్మగిల నయనమ్ములేదు." – కంటె విషాదకరమైన గీతం ఏదుంది? ఈ సమస్య నన్ను బాధించింది. దీన్నిబట్టి ఈ సమస్యని నవలలో చర్చించి, వొక సమాధానం కనుక్కున్నానని కాదు. ఈ వస్తువుని వ్రాసేస్తే విషయం నాకు విశదపడుతుందనీ, నలుగురితో పంచుకుంటే బాధనుండి విముక్తి లభిస్తుందనీ తోచింది. వ్యక్తిగతమైన విముక్తి ఈ నవలకి ప్రేరణ.

పై వాక్యాలలో బుచ్చిబాబు నిజాయితితో "సమస్య బాధించింది సమాధానం కనుక్కున్నానని కాదు" అన్నాడు. అందుకే రచయితగా నేటికీ చిరంజీవిగా వున్నాడు. అందుకే నా ఈ చిన్న కవిత

ప్రయత్నాలన్నీ వ్యర్థం
జీవితం ఎప్పుడో ఎక్కడో ఆగిపోయింది
కాని
అంతో ఇంతో చైతన్యం చింతై మిగిలిపోయింది

ఊహకి స్పృహకి వత్యాసం

ఊహ బాహ్యప్రపంచాపు జ్ఞానం

స్పృహ  అంతరంగపు సంస్కార అల

బుచ్చిబాబులో అంతరంగపు కళ సంస్కృతి అన్ని స్పృహె! అదే వొక  రాసాను భూతి.  చిన్న ఉదాహరణ.

* కళద్వారా ఉద్రేకాన్ని ప్రదర్శించాలంటే, ఆ ఉద్రేకంతో సమంగాతూగే పరిస్థితులనుగాని, వస్తువులనుగాని సృష్టించాలి; భౌతికానుభవంలో అంతమయ్యే ఆ పరిస్థితులను, వస్తువులను చిత్రించగానే, ఆ ఉద్రేకం ఉద్భవిస్తుంది. బాహ్య స్థితిగతులకు, ఆంతరంగిక ఉద్రేకానికి సమత్వం కుదిరినప్పుడే రసానుభూతి కలుగుతుంది. "హామ్లెట్"లో ఇది లేదు. స్థూల జగత్తులో కనపడే వాటికి మించిపోయిన వుద్రేకానికతను లొంగిపొయ్యాడు తల్లిచర్య అతనికి రోత పుట్టిస్తుంది. కాని ఆ రోత తీవ్రతకి "తల్లి ప్రతిమ" సరిపడలేదు. అతని ఏవగింపు ఆమెని కమ్మివేసి అతీతమైంది. ఆ బాధకి సరిపడ్డ వస్తువు బాహ్యజగత్తులో లేకపోవడంవల్ల అతను విముఖుడయ్యాడు.

అంటాడు బుచ్చి బాబు

పై నిర్వచనం చెయ్యడం తేలిక కాని తన నవలలో దాని ప్రతిబింబించడం కష్టం, బుచ్చిబాబు అలాకాదు అలాచేసి తర్కానికి మించిన పాత్రలు సృష్టించ గలడు. ఉదాహరణకి అమృతం, అమృతంతో అనుభవం!



బుచ్చిబాబు

చివరకు మిగిలేది నవలనుండి చదవండి.....,

నీడలు వెన్నెట్లో మెరిసిన మంచిగంధం మ్రానులా తీర్చుకున్నాయి విప్పారుకుని, ప్రేమతో పదింతలైంది మోహం.

"అమృతం..."

అతనికి ఏమనాలో తెలియడంలేదు. వాక్యాలూ, మాటలు అన్నీ మాయమయ్యాయి.

"ఏం బావా?"

ఉప్పెనలా గాలి గదంతా కమ్మేసింది. కడసారినృత్యం ముగించి దీపం మూర్ఛపోయింది. అమృతం చేతులు అతని భుజంమీదపడ్డాయి. సముద్రంలో కొట్టుకుపోయే వ్యక్తికి; రబ్బరుబంతి దొరికినట్లుగా. ఏదో శక్తి అతన్ని కిందికి నెట్టేస్తోంది. అతను మంచం మైన కాళ్ళు [illegible] కూలబడిపోయ్యాడు. అంతా చీకటి. అతని కళ్లు అమృతం కళ్ళో తెరుచుకున్నాయి. అతని నుదిటిని చలిమంటలా కాల్చింది అమృతం కడుపు. కనురెప్పలు, ఆమె పెదాలు మెత్తగా కోసేస్తున్నాయి, ఆమె రెండు చేతులూ అతన్ని ఎక్కడికో తీసుకుపోతున్నాయి. భరించరాని సౌందర్యపు వెలుగులో అతనికి స్పృహ తప్పింది. అమృతం బుట్టముంచి పూడ్చింది. జడంతా అతన్ని కప్పేసింది— నిశీథిలా కన్నీటి చుక్కలచే తీసతడిసి, అమృతం తొడలు చలితో వేడెక్కుతున్నాయి. ఆకాశం తన వొక్కడి మీద నిశ్చింతగా వర్షిస్తోన్నట్టు, అతని మెడ వెనుక భాగం మీద, కన్నీరు వునికి వున్న ఇంద్రధనస్సులా ఆవరించింది. "బావా" అంది ముక్కలై లయ కోసం తడుములాడుతున్న కంఠంతో. భూమి తిరిగిపోతోంది, స్థలం సమయం గతులు తప్పాయి. విశ్వమే కదిలిపోతున్నట్లుంది. ఎక్కడికో ఇంకా, యింకా దగ్గరగా కలిసి, వొకరై, అన్ని రహస్యాలనీ ఛేదించి, అన్ని లోతుల్నీ శోధించి, అన్ని శిఖరాలనీ సాధించి, వొంటి జీవంగా కొట్టుకుని, విశ్వరహస్యానికి ప్రాణం పోశారు. ఆలోచనా, విమర్శనా, తర్కం. చైతన్యం—అన్నీ ఉద్రేకాల ప్రవాహంలో కెరటంపై నురుగలా కొట్టుకుపోతున్నాయి. దేనికోసమో, రెండు ప్రాణులు సృష్టిశక్తులను కేంద్రీకరించి పెనుగులాడుతున్నాయి — ఎక్కడో అది యథార్థమై పుట్టుంది, రక్తం పట్టు తప్పి నిష్క్రద్రావకంలా పొర్లి శరీరాన్ని కడిగి పవిత్రం చేస్తోంది, సర్వేంద్రి

ఛాయాలూ విడిపోయి జీవకణాలుగా శరీరాల్ని మార్చేశాయి. శరీరం అనుభవంతో అలైస్రపోయింది.

* * *

ఆ క్షణం సృష్టి నిల్చిపోయింది ప్రాణం స్థిమిత పడింది. నిప్పులో కాలిన మల్లెపూల పరిమళం, అమృతం శ్వాసలో చుట్టేసింది, మెత్తటి ఖరంతో తడిసి ముద్దయి, ఆనందంతో ఎఱ్ఱగా అలిసిపోయి, సూర్యుడి లోని వేడిమికి కరిగిన మంచుకణమై, అమృతం పక్కమీద వాలిపోయింది. ఆ శరీరం అది, ఎవ్వరూ 'యిది నాది' అనలేరు. సృష్టి అనాది నుంచి వుండిపోయి నిద్రనించి లేచి మరచిపోయిన శరీరం అది.

దయానిధి మంచం మీద నుంచి నేలమీద కూలిపొయ్యాడు.

అమృతం చేతికింద దిండు, కిందికి జారింది, దాని మీద తల ఆనించి కళ్ళు మూశాడు. ఓపిగ లేకుండా కురుస్తున్న వర్షం నిలిచిపోయింది. చప్పబడి, నీరసించి ప్రకృతి విశ్రమించింది, విషాదంగా వెన్నెల కిటికీలోంచి నిడొక్కలిస్తోంది. పక్క డాబాలో గడియారం వొంటి గంట కొట్టింది. ధి లేచి వెళ్ళి, గది గుమ్మం ముందు మంచం మీద పడుకున్నాడు. నారయ్య, నారాయణ సినిమా నుంచి రావడం, పక్కచుట్టలు సర్దుకుని, పడుకోవడం చప్పుడైంది.

దయానిధికి నిద్ర పట్టలేదు. లేచి నిలబడ్డాడు, కాళ్ళు నేల మీద ఆనడంలేదు. మరో శరీరంలోకి జొరబడ్డట్లయింది. అమృతం శరీరం పరిమళం తనని ఆవరించింది. తువ్వాలతో మొహం తుడుచుకున్నాడు. గదిలో కెళ్ళి అగ్గిపుల్ల గీసి, దీపం ముట్టించాడు, తలుపు చేరేశాడు, అతనికి భయమేసింది, సిగ్గేసింది తనదే ఆ మొహం మరో లోకంలో కెళ్ళి, అద్దంలో నీడ చూసుకున్నట్లుంది, అలిసి కృశించిన మొహంలో ఏదో కొత్త వికాసం, వెలుగు, ప్రతిభ కనిపిస్తోంది, ఈ కళ్ళతో మళ్ళా ప్రపంచాన్ని చూడడమా! స్వప్నంలో తెరుచుకుని చూడటం నేర్చుకున్న నేత్రాలతో యీ బాహ్యప్రపంచాన్ని చూడటమా?

దీపం తీసుకుని మంచం దగ్గరకెళ్ళి పైకెత్తి, అమృతం కేసి చూశాడు, సిగ్గేసింది. ఆమె కేసి చూడలేక పోయాడు, అది నిద్రా

దేవతే నిద్రపోవడం లాగుంది, దీపం దాచేశాడు, బైట రోడ్డు మీద్కి వొచ్చేసి ఆకాశం కేసి చూస్తూ వొంతెన మీద కూర్చున్నాడు, బనీను లోపల మెడ వెనుక ఏదో పట్టుకున్నట్లయింది. తడిమి బైటకితీశాడు. నల్లటి పొడుగాటి వెంట్రుక, అమృతం జడలోది. అతనికి భయమేసింది. తనకే తను వింత మనిషి లాగున్నాడు. అతని పూర్వపు భావాలు, ఆదర్శాలు, అభిప్రాయాలు—వాటికీ తన నిజతత్వానికీ ఎంతటి భేదం వుందో తెలుసుకుంటే అతనికి భయమేస్తోంది. అతని తత్వం అతనికే తెలీక పోవడం ఆశ్చర్యం. తను ఆ వాతావరణంలో వుండలేడు. అదంతా మైలపడి పోతుంది. సూర్యోదయం కాగానే అమృతాన్ని ఎల్లా చూడగలడు? అమృతం తన నిజస్వరూపాన్ని తనకి చూపించి, హాయిగా నిద్రపోయింది. ఈ కళ్ళతో యీ వ్యక్తులనీ, యీ స్థలాన్నీ చూడలేడు, చంద్రుడే చిత్రంగా కదుల్తున్నాడు. పక్కింటి గడియారం రెండు కొట్టింది. లోపలి కొచ్చి మెట్లమీద కూర్చున్నాడు. సుశీల చావుకి కారణమైన తను కృష్ణమూర్తికి మందు లిచ్చినతను, అవకాశం వున్నా, కోమల్ని తాకకుండా బైటకొచ్చిన తను, షేక్స్‌పియరు సమస్యని పరిష్కారం చేయదలచిన తను—


లోపలి కెళ్ళి, చప్పుడు కాకుండా, డ్రాయర్లోంచి, షేక్స్‌పియర్ వ్యాసం తీసుకుని, బైట కొచ్చి, మెట్లమీద కూర్చొని, నిప్పుపుల్ల వెలిగించి, కాగితాలని తగలబెట్టాడు. మళ్ళా లోపలి కెళ్ళి, అమృతం పెట్టితీసి సబ్బుబిళ్ల పెట్టెని పెళ్ళగించాడు. అందులో రెండు వందల ఎనభై రూపాయ లున్నాయి. భూములమీద శిస్తు కాబోలు. అంతే? మిగతాది నారాయణ దగ్గరుండి కాబోలు. ఎనభై పెట్టెలో వుంచి, రెండువందలు తీసుకున్నాడు. తాళాల గుత్తి దిండుకింద వుంచాడు. అమృతం తలవెంట్రుక కవర్లో పెట్టాడు. తొందరగా హోల్డాలు సర్దుకున్నాడు. అమృతం బరువుగా కదిలి, పక్కకి తిరిగి పడుకుంది. పక్కింటి గడియారం మూడు గంటలు కొట్టింది. ఓ వుత్తరం రాసి, నారయ్య చాపకింద పెట్టాడు. మరో వుత్తరం రాసి అమృతం గాజు వెనకపెట్టాడు. "ఋణం తీర్చుకో సాహసించడానికి నే నెవర్ని?" అని. అది చదివి ఏమనుకుంటుందో! "ఏం

వ్రాతలు బాబా—నీ దంతా చిత్రం'' అంటుంది కోమలి. గోడకున్న కోటు తొడుక్కున్నాడు. మరోసారి దీపం పైకెత్తి అమృతంకేసి చూపించాడు అంత నిద్రపోతూ దానికి ఎంతటి నిర్మలహృదయమో! ఒకసారి పవిత్రంలో ప్రవహించిన అమృతం!

దీపం తగ్గించి తలుపులు జేర్లేసి, హోల్డాలు తీసుకుని బైట కొచ్చి, గేటు మూసి రోడ్డుమీదికి కదిలాడు. పక్కింటి గడియారం నాలుగు కొట్టింది; బెజవాడ బండికి అరగంట టైముంది సూర్యోదయం కాదు.

ఈ సంఘటన జరిగిన కొన్నాళ్ళకి దయానిధి అమృతం ఇంటికి వెళతాడు. అక్కడ అమృతం కూతురు ఉయ్యాలలో వుంటుంది. అతను అమృతం గురించి ఏవేవో వుహించుకుంటాడు చదివి తీరవలసినదే!..

కానీ అతనికి తటస్త పడ్డ అమృతం వేరు, స్త్రీ లో వుండే సిక్రేటివ్ నేచర్ ని గొప్పగా చూపించాడు బుచ్చిబాబు, అమృతం కూతురు గురించి సంభాషణ అమృతం ప్రవర్తన అతనికి ఆశ్చర్యాన్ని కలుగచేస్తాయి.



ఆవిడెల్లా కనుక్కుందో!

"అత్తయ్యా, అచ్చంగా బావ పోలిక కాదూ?"

అతని గుండెలు, దడదడ కొట్టుకుంటున్నాయి. ఇదేవిటి, యిల్లా నిర్భయంగా అనేస్తుంది? అతన్ని కదిపివేసిన మహత్తర అనుభవం-తనకి జరిగనట్లుగానే, ప్రవర్తిస్తుంది అమృతం. వొంకాయల బేరం తెగింపుకాక, కూరల మనిషిని పొమ్మన్నట్లు - అంత మలకన!

"మూడుండి దానికళ్ళు, నోరు అంతా బావ పోలికే" - అన్నది అమృతం అతని కళ్ళల్లోకి వయ్యారంగా చూస్తూ.

"పెద్దయితేగాని పోలికలు బైటపడవు. బాజయ్యగారి పోలికలు రాకుండా పోతాయా మరి", అన్నది అమృతం అత్తగారు.

"ఏవేళైందో భోజనంచేసి వొడ్డించు", అంటూ అత్తగారు వంటింట్లోకి నడిచింది.

"ఎలా వుంది బావా, నీ కూతురు?" అన్నది అమృతం.

"నిజంగా నా కూతురే?" అని అడగాలిని పించింది తనకి ధైర్యం తెచ్చుగుని. గొంతు సవరించుకున్నాడు. "ఐతే, అమృతం.... నన్నో అనుమానం బాధిస్తోంది-" అని మాటలు వెదుక్కుంటున్నాడు.

"నేనూ, వారూ మీరూ రెండుకు రాలేదనేనా? సరే. మంచివాడివే లే, — మమ్మల్ని రమ్మన్నావా ఏమిటి?" అని లోపలి కెళ్ళి, చెంబుతో నీళ్ళు, తువ్వాలు, సబ్బు పెట్టె తీసుకొచ్చింది.

ఇంతలో కాంతారావు వొచ్చాడు. అందరూ భోజనానికి కూర్చున్నారు.